**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.26.10.2021.**

# సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ గ్రౌండ్ నందు పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని ప్రారంభించిన

**....లా & ఆర్డర్ అడిషనల్ డి.జి. గారు మరియు పోలీస్ కమీషనర్ గారు....**

దేశ రక్షణ, అంతర్గత పరిరక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ మరియు ప్రజా శాంతి భద్రతల పరిరక్షణ కోసం అరాచక శక్తుల అణచివేసే క్రమంలో విధి నిర్వహణలో అశువులు బాసిన అమర పోలీసు వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారి త్యాగనిరతికి చిహ్నంగా వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ విధి నిర్వహణలో పోలీసు వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ సమాజ సేవలో ధైర్యసాహసాలు ప్రదర్శించి వారి ప్రాణాలను త్యాగం చేసిన పోలీసు అమర వీరుల అత్యున్నత త్యాగనిరతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన **"పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం"** జరుపుకోవడం జరుగుతోంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌ॥ డి.జి.పి. శ్రీ డి.గౌతమ్ సవాంగ్, ఐ.పి.ఎస్. గారి ఆదేశాల మేరకు ది.21.10.2021వ తేదీ నుండి ది.31.10.2021వ తేదీ వరకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను వివిధ అంశాలపై రూపొందించిన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

ఈ సందర్భంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలలో భాగంగా విజయవాడ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ గ్రౌండ్‌లో ది.26.10.2021వ తేదీ మరియు 27.10.2021వ తేదీ వరకు రెండు రోజులు పాటు ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని ది.26.10.2021వ తేదీన లా&అండ్ ఆర్డర్ అడిషనల్ డి.జి. శ్రీ రవిశంకర్ అయ్యనార్, ఐ.పి.ఎస్., గారు మరియు విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారు ముఖ్యఅతిధులుగా విచ్చేసి పావురాలను, బెలూన్‌లను ఎగరవేసి ఈ ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని ప్రారంభిండచం జరిగింది.

ఈ సందర్భంగా అడిషనల్ డి.జి. గారు మరియు పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ.... అక్టోబర్ 21వ తేదీకి ఒక ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమర వీరులను గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, ఈ రోజు రాష్ట్ర పోలీస్‌శాఖ తరుపున, సిటీ పోలీశాఖ తరుపున ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఆర్మ్డ్ రిజర్వ్ గ్రౌండ్ నందు నిర్వహించడం జరిగిందని, ఈ ఓపెన్‌హౌస్ యొక్క ముఖ్యఉద్దేశ్యం ఏమిటంటే పోలీస్‌శాఖలో అధునిక పద్ధతిలో ఉపయోగిస్తున్న ఆయుధాలు, సైబర్ క్రైమ్ నేరాలను ఏవిధంగా చేదిస్తున్నాము, తీవ్రవాదులు, మావోయిస్ట్‌లను ఎదుర్కొనుటలో ఏవిధమైన సాధనాలు, అయుధాలను పోలీసు వారు ఉపయోగించి ముందుకు వెళ్ళుతున్నాము అనేది సమాజంలోని ప్రజలకు, యువతకు, విద్యార్థులకు తెలియజేసి అవగాహన కలిగించేందుకు, ఈ ఓపెన్‌హౌస్ కార్యక్రమం రెండు రోజులు నిర్వహించడం జరుగుతుందని కావునా అందురు వీక్షించవచ్చు అన్నారు.

సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన ఓపెన్ హౌస్‌లో బి.డి. (బాంబ్ నిర్వీర్యం) బృందాలు, డాగ్ స్క్వాడ్, డ్రోన్‌లు, బాడీ వాన్ కెమెరాలు, వివిధ రకాల ఆయుధాల పనితీరు, ఎన్.డి.ఆర్.ఎఫ్., ఏ.పి.ఎస్.డి.ఆర్.ఎఫ్., సిటీ సెక్యూరిటీ వింగ్, కమ్యునికేషన్, సైబర్ క్రైమ్, క్రైమ్ స్పాట్, ఆక్టోపస్, ట్రాఫిక్ గురించి మరియు వాటర్ కెనాన్, వజ్ర తదితర వాహనాల పాత్ర మరియు పని తీరు గురించి పాఠశాల మరియు కళాశాలల విద్యార్థులకు సిబ్బందితో సమగ్రంగా వివరించి, అవగాహన కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాగ్‌షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి విద్యార్థులను అలరించింది.

ఈ కార్యక్రమానికి ఈస్ట్ డి.సి.పి. శ్రీ హర్షవర్ధన్ రాజు, వెస్ట్ డి.సి.పి. శ్రీ బాబురావు, అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి మేరీ ప్రశాంతి, సి.ఎస్.డబ్ల్యూ. డి.సి.పి. కుమారి ఉదయరాణి, టాస్క్‌ఫోర్స్ ఏ.డి.సి.పి. శ్రీ శ్రీనివాసరావు, ట్రాఫిక్ ఏ.డి.సి.పి. శ్రీ సర్కార్, స్పెషల్ బ్రాంచ్ ఏ.డి.సి.పి. శ్రీ లక్ష్మీపతి, ఏ.సి.పి.లు శ్రీ హనుమంతరావు, శ్రీ రమేష్ బాబు, శ్రీ ఖాదర్ బాషా, శ్రీ వి.వి.నాయుడు, శ్రీ చెంచి రెడ్డి, ఇన్‌స్పెక్టర్‌లు, ఆర్.ఐలు, ఎస్.ఐ.లు, ఆర్.ఎస్.ఐలు, సిబ్బంది మరియు వివిధ పాఠశాలల మరియు కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

---xx---